# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

బుధవారం 26, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :18 | పేజీలు :06




## ఉత్కంఠ పోరు

- రేపే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్
- రెండు టీచర్, గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నిక
- నల్లగొండ ఉపాధ్యాయ బరిలో 19 మంది..
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు

06

## అయ్యో చిట్టి తల్లీ..

- నీటి తొట్టిలో పడి నాలుగేళ్ల చిన్నారి మృతి
- స్టేషన్ ఘన్‌పూర్‌లోని అమ్మ మ్మ ఇంటి వద్ద ఘటన
- స్వగ్రామం నష్కల్‌లో విషాదం


06



## ర్యాగింగ్‌కు విద్యార్థిని బలి!

- అగ్రికల్చర్ స్టూడెంట్ ఆత్మహత్య
- కాలేజీ గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్న యువతి
- పైడిపల్లి వ్యవసాయ కళాశాలలో కలకలం

06



# శివోహం



- శివనామస్మరణతో మార్మోగుతున్న శైవక్షేత్రాలు
- ఉమ్మ డి జిల్లాలోని ఆలయాలు కిటకిట
- ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు
- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ
- ప్రముఖుల ప్రత్యేక పూజలు
- పోలీసుల భారీ బందోబస్తు

- లోపలి పేజీల్లో

హరహర మహాదేవ శంభో శంకర.. అంటూ శివనామస్మరణతో శైవక్షేత్రాలన్నీ మార్మోగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటల నుంచే స్వామివారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ఆలయాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబుచేశారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో ఎల్ఈటీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.

- అక్షరదర్బార్, వరంగల్

## రాష్ట్రంలో మూడు అనుమానాస్పద హత్యలు

### కేటీఆర్‌పై బాంబు పేల్చిన సీఎం రేవంత్‌రెడ్డి



- రాజలింగమూర్తి, కేదార్నాథ్, సంజీవరెడ్డి మృతిపై విచారణ ఎందుకు కోరడంలేదు
- ప్రభుత్వాన్ని కోరితే విచారణ చేస్తాం..
- దుబాయ్‌లో మాజీ ఎమ్మెల్యే ఎందుకు ఉన్నాడు ?
- ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు
- ప్రధాని మోడీతో కీలక భేటీ..
- ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి

03





### అక్రమాలే

## ఆదాయ వనరులు!

**అటవీ శాఖలో అక్రమార్జనే లక్ష్యంగా ఓ అధికారి విధులు**

అటవీశాఖలోని కొందరు అధికారులు అక్రమాలను తమ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. ప్రధానంగా అటవీ భూముల్లోని చెట్ల నరికివేత, కలప, ఇసుక అక్రమ రవాణా, వినియోగాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రేంజ్ పరిధిలోనూ ఇదే జరుగుతున్నట్లు తెలిసింది. ఈ రేంజ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారి ఒకరు తన రూటే సెపరేట్ అనే రీతిలో అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. తన పేరులో ఆపదమొక్కులవాడిని గుర్తు చేస్తున్న సదరు అధికారి క్షేత్రస్థాయిలో అక్రమార్కులతో అవగాహన కుదుర్చుకొని అందినకాడికి దండుకోవటంలో టార్గెట్ రీచ్ అవుతున్నట్లు తెలిసింది. అటవీశాఖ నుంచి అనుమతులు లేకపోయినా ఓ పట్టాదారుడి భూమిలోని టేకు చెట్లకు అక్రమంగా వెలిసిన నెంబర్లతో ఈ అధికారి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

– అక్షరదర్బార్, హనుమకొండ

- అటవీ సంపదను కొల్లగొడుతున్న వ్యక్తులకు ప్రోత్సాహం
- అటవీ భూముల్లోని చెట్ల నరికివేత, కలప, ఇసుక అక్రమ రవాణాకు సపోర్ట్
- పెనాల్టీ పేరుతో అక్రమార్కుల నుంచి కొంత డబ్బు ప్రభుత్వ ఖాతకు జమ
- అంతకంటే ఎక్కువ మొత్తంలో ముడుపులు గుంజుతున్న వైనం
- వెరసి క్షేత్రస్థాయిలో కనుమరుగవుతున్న అటవీ సంపద

05

బుధవారం
26.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



కురవి ఆలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ దంపతుల పూజలు



వేయి స్తంభాల ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కావ్య



మెట్టుగుట్టలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నాగరాజు పూజలు



వేయి స్తంభాల గుడిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దంపతులు




# శివోహం

- శివనామస్మరణతో మార్మోగుతున్న శైవక్షేత్రాలు
- ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు కిటకిట
- ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు
- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ
- ప్రముఖుల ప్రత్యేక పూజలు
- పోలీసుల భారీ బందోబస్తు

అక్షరదర్బార్, వరంగల్: హరహర మహాదేవ శంభో శంకర.. అంటూ శివనామస్మరణతో శైవక్షేత్రాలన్నీ మార్మోగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటల నుంచే స్వామి వారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ప్రముఖ శైవాలయం వేములవాడ రాజరాజేశ్వరస్వామి, మేడ్చల్ జిల్లా కీసరగుట్ట శివాలయం, సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మల్లికార్జున స్వామి, హనుమకొండలోని వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి, ఐనవోలు మల్లికార్జునస్వామి, భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తేశ్వరస్వామి, ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప, మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని భద్రకాళీసమేత వీరభద్ర స్వామి, జనగామ జిల్లా పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి, కాజీపేట మండలం మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ఆది దంపతులను దర్శించుకునేందుకు భక్తులు క్యూకట్టారు. ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ఆలయాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబుచేశారు. జాగరణ ఉండే భక్తుల కోసం పలు ఆలయాల్లో ఎల్ఈటీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తలను నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.









ఎమ్మెల్సీలు సత్యవతి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకుల పూజలు





# కుంభమేళాలో చల్లా దంపతులు..

అక్షర దర్బార్, పరకాల : మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ రాజ్ లోని గంగా, యమున,సరస్వతి నదుల త్రివేణి సంగమంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దంపతులు పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా

- ఒకే రోజు 15290 టన్నుల బొగ్గు రవాణా
- భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి



అక్షర దర్బార్, జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియాలో గతంలో ఎన్నడూ లేని విధంగా మంగళవారం ఒక్క రోజే అత్యధికంగా 15,290 టన్నుల బొగ్గును రవాణా చేసినట్టు భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతన లక్ష్యాలను రక్షణ సూత్రాలను పాటిస్తూనే సాధించాలని, అదేవిధంగా బొగ్గు రవాణా లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. సమావేశంలో ఏరియా ఎస్ఓటు జీఎం కవీంద్ర ఏజీఎం (ఐఈడి) జోతి, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ అశోక్ అన్నారు. కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై అశోక్ ప్రారంభించారు.

# తెలంగాణ రాష్ట్రంలో మూడు అనుమానాస్పద హత్యలు..

- కేటీఆర్‌పై బాంబ్ పేల్చిన సీఎం రేవంత్రెడ్డి
- రాజ లింగమూర్తి, కేదారినాథ్, సంజీవరెడ్డి మృతిపై విచారణ ఎందుకు కోరడంలేదు
- ప్రభుత్వాన్ని కోరితే విచారణ చేస్తాం..
- దుబాయ్‌లో మాజీ ఎమ్మెల్యే ఎందుకు ఉన్నాడు ?
- ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి సంచలన వ్యాఖ్యలు
- ప్రధాని మోడీతో కీలక భేటీ..
- ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి



అక్షరదర్బార్, న్యూఢిల్లీ: హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఐదు అంశాలపై ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అండగా నిలవాలని కోరారు. ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, ఇటీవలి కాలంలో వరుసగా చోటు చేసుకుంటున్న మరణాలు అంశాలపై రేవంత్ హాట్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ అనుమానాస్పదంగా మృతి చెందితే.. కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. విచారణ కోరతారా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముడు అనుమానాస్పద మరణాలు చోటు చేసుకున్నాయన్నారు. కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న న్యాయవాది సంజీవ్ రెడ్డి, కేసు వేసిన లింగమూర్తి మరణాలపై కేసీఆర్ ఎందుకు విచారణ కోరడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఫిర్యాదు వస్తే తాము విచారణ చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక మాజీ ఎమ్మెల్యే దుబాయ్‌లోనే ఉన్నారని.. అతను ఎవరు అని ప్రశ్నించారు సీఎం.

## త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణ..

త్వరలోనే డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోందని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతా అవినీతే జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం నిపుణుల కమిటీ నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పందించిన సీఎం.. ఉప ఎన్నికలు ఎలా వస్తాయో అర్థంకావడం లేదన్నారు. పోటీలో లేని వారు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సెటైర్లు వేశారు. అధ్యక్షుడు ఎవరైనా బీజేపీతోనే తమకు పోటీ అని రేవంత్ పేర్కొన్నారు. బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేస్తోందని ఆరోపించారు. ఫోన్ టాపింగ్ అంశంలో విదేశాలలో ఉన్న వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సీఎం.. ఈ విషయంలో కేంద్ర మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. తాను ప్రధానికి ఇచ్చిన ఐదు విజ్ఞప్తులను సాధించుకొని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ మీద ఉందని సీఎం పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ




అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 27న జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో పోలింగ్ మెటిరియల్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల్లో పురుషులు 215 మంది మహిళా ఓటర్లు 114 మంది మొత్తం 329 మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి భూపాలపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, కొత్తపల్లి ఘోరి మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయుల పట్టభద్రులకు మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, కాటారం, పలిమేల మండలాల్లో 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 64 మంది పురుషులు, 19 మంది మహిళలు మొత్తం 83 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పట్టభద్రులకు సంబంధించి నిజామాబాద్–మెదక్–ఆదిలాబాద్–కరీంనగర్ జిల్లాలకు 5 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహా దేవపూర్, మహా ముత్తారం, మల్హర్ రావు, కాటారం, పలిమేల మండలాల్లో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రాల్లో 1734 మంది పురుషులు, 749 మంది మహిళలు మొత్తం 2483 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పటిష్ట బందోబస్తు

## మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా 150 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాలో 1663 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని పోలీస్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, 100, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ఏర్పాట్లు పూర్తి

అక్షర దర్బార్, ఆత్మకూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. పోలింగ్ సిబ్బంది సామగ్రిని బుధవారం పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చారు. మండలంలోని 69 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.



# ఎన్నికలకు సర్వం సిద్ధం

- ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్

అక్షరదర్బార్, మహబూబాబాద్: నల్లగొండ– వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్ నుంచి జిల్లాలోని 16 కేంద్రాలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు కే.కృష్ణవేణి, జి.గణేష్, ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టరల్ అధికారులు తదితరులు ఉన్నారు.



బుధవారం
26.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# హరహర మహాదేవ..

- శివ నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు
- ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. బుధవారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముక్కంటికి జలాభిషేకం చేసి దీపాలు వెలిగిస్తూ మొక్కులు చెల్లించారు.

## దన్నసరి ఆలయంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పూజలు

అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లోని దన్నసరి గ్రామ శివారులోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం నాడు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమా-నాగేశ్వర్ రావు,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,వేముల శ్రీనివాస రెడ్డి,పోలెపాక నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ సురేష్,బందరపు వెంకన్న,కనుకుల రాంబాబు,శేఖర్ రెడ్డి,అజిత్ రెడ్డి,కొమకుల రమేష్,నర్రా అశోక్,శ్రీధర్ యాదవ్,మహేష్,పవన్,కిషోర్,తండ మహేష్ పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాకాంక్షలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణావు శుభాకాంక్షలు తెలిపారు. మహాశివుడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రార్థించారు. నదీ స్నానాలు, ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్ఠతో ఆచరిస్తున్న భక్తులకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## కురవి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు

అక్షర దర్బార్, మహబూబాబాద్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కురవిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్-డాక్టర్ ప్రమీళ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శివాలయంలో బీజేపీ నేతల పూజలు

అక్షరదర్బార్, ఆత్మకూర్: ఆత్మకూర్ మండలంలోని కటాక్షపూర్ గ్రామంలోని కోటగుళ్లు, త్రికూట శివాలయాన్ని బుధవారం బీజేపీ నేతలు సందర్శించారు. పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు-స్వర్ణలత దంపతులు పాల్గొని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతి ప్రాచీనమైన ఈ దేవాలయాన్ని పునర్ నిర్మించుకోవాలని, దానికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు, వాడికారి రాజు, అల్లి మహేందర్, పీసాల సాంబయ్య, ఎస్ డీ సర్దార్, కందగట్ల రమేష్, ఎండీ హిమామ్ పాషా, నిమ్మల నాగరాజు, సంగ ఐలయ్య, మత్తె వెంకటేశ్, మారేపల్లి రాజన్న, కీర్తి లక్ష్మణ్, మచ్చిక నగేష్, తొర్నే రఘు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంపత్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు భక్తులకు మంచినీరు, క్యూ లైన్లు ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా గుడిమిట్ట, హరిహర అయ్యప్ప స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం అభిషేకాలు నిర్వహించారు.

## రేగొండ మండలంలో..

అక్షర దర్బార్, రేగొండ: మండల కేంద్రంలోని గడిపల్లి శివాలయం, తిరుమలగిరి శివారు వెంకటేశ్వర స్వామి సన్నిధిలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం శివాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.




కురవి ఆలయంలో పోలీసులకు సూచనలిస్తున్న ఎస్పీ


దన్నసరి మల్లికార్జున స్వామి దేవాలయంలో


బుగులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో..




పరకాల కుంకుమేశ్వర స్వామి ఆలయంలో పూజలు..

# గోమాతకు వైభవంగా సీమంతం

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తజనం

అక్షరదర్బార్, కాశీబుగ్గ: వరంగల్ కాశీబుగ్గ ఏనుమాముల రోడ్డులోని బాలాజీనగర్ లోని శ్రీ కైలాస ఈశ్వర ప్రభక్త ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోమాతకు వైభవంగా సీమంతం నిర్వహించారు. ఆలయం ప్రాంగణంలోని గోశాలలో ఉన్న వకలా మాత గోవు గర్భం దాల్చగా, భక్తులు పున్నమి ఎల్లయ్య, యమున దంపతులు గోమాతకు సీమంతం చేయడానికి ముందుకు వచ్చారు. వేద పండితులు తాళ్లూరి వెంకటేశ్వర్లు, సురేష్ ఆచార్యుల మంత్రోచ్చరణ మధ్య గోమాతకు కొత్త చీర



కట్టించి, 108 రకాల నైవేద్యాలు, పూలు సమర్పించి సీమంత పూజలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు హస్తం రాజు, గంధం రవి, వివేకానంద, దయానంద తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలే ఆదాయ వనరులు!

- **అటవీ శాఖలో అక్రమార్జనే లక్ష్యంగా ఓ అధికారి విధులు**
- **అటవీ సంపదను కొల్లగొడుతున్న వ్యక్తులకు ప్రోత్సాహం**
- **అటవీ భూముల్లోని చెట్ల నరికివేత, కలప, ఇసుక అక్రమ రవాణాకు సపోర్ట్**
- **పెనాల్టీ పేరుతో అక్రమార్కుల నుంచి కొంత డబ్బు ప్రభుత్వ ఖాతకు జమ**
- **అంతకంటే ఎక్కువ మొత్తంలో ముడుపులు గుంజుతున్న వైనం**
- **వెరసి క్షేత్రస్థాయిలో కనుమరుగవుతున్న అటవీ సంపద**

అక్షరదర్బార్, హనుమకొండ : అటవీశాఖలోని కొందరు అధికారులు అక్రమాలను తమ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. ఈ క్రమంలో అటవీ సంపద కొల్లగొడుతున్న వ్యక్తులను అడ్డుకోవడానికి బదులు స్వప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్నారు. ప్రధానంగా అటవీ భూముల్లోని చెట్ల నరికివేత, కలప, ఇసుక అక్రమ రవాణా, వినియోగాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. ఉన్నతాధికారులకు అనుమానం కలగకుండా పెనాల్టీ పేరుతో జరిమానా డబ్బు కొంత ప్రభుత్వ ఖాతాకు జమజేసి అంతకంటే ఎక్కువ మొత్తం డబ్బును ముడుపులుగా పుచ్చుకుంటున్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రేంజ్ పరిధిలోనూ ఇదే జరుగుతున్నట్లు తెలిసింది. ఈ రేంజ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారి ఒకరు తన రూటే సెప'రేట్' అనే రీతిలో అక్రమార్జనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. తన పేరులో ఆపదమొక్కులవాడిని గుర్తు చేస్తున్న సదరు అధికారి క్షేత్రస్థాయిలో అక్రమార్కులతో అవగాహన కుదుర్చుకొని అందినకాడికి దండుకోవటంలో టార్గెట్ రీచ్ అవుతున్నట్లు తెలిసింది. అటవీశాఖ నుంచి అనుమతులు లేకపోయినా ఓ పట్టాదారుడి భూమిలోని టేకు చెట్లకు అక్రమంగా వెలిసిన నెంబర్లతో ఈ అధికారి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

## - మచ్చుకు కొన్ని ఉదాహరణలు

- ఎల్కతుర్తి రేంజ్ పరిధిలోని సదరు అధికారిపై గల ఆరోపణలు కొన్ని మచ్చుకు ఇవి
- ఇటీవల ఓ గ్రామం వద్ద వెదురు చెట్ల నరికివేత జరిగింది. ఇది అటవీ భూమిలోనే జరిగిందని నరికివేతకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి రూ.10వేల పెనాల్టీ విధించారు. ఇక్కడ సదరు అధికారి మరో రూ.10 వేల ముడుపులు గుంజినట్లు తెలిసింది.
- ఈ అధికారి విధులు నిర్వహిస్తున్న క్షేత్రం పరిధిలో తుమ్మ, వేప చెట్ల నరికివేత ఎక్కువగా జరుగుతుంది. వీటిని అక్రమంగా నరికి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్న వ్యక్తుల నుంచి కూడా మామూళ్లు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో కలప అక్రమ రవాణా దారులకు పెనాల్టీ విధిస్తూనే తన టార్గెట్ రీచ్ అవుతున్నట్లు తెలిసింది.
- ఇక్కడ రెండు సామిల్స్ ఉంటే ఒక సామిల్ లో అక్రమ దందా జరుగుతుందనే ఆరోపణ ఉంది. ఈ సామిల్ లీజు దారుడు అన్నీ తానై సదరు అధికారితో అవగాహన కుదుర్చుకుని అక్రమ దందా నిర్వహిస్తున్నాడని, అనుమతులు లేకుండా కలప కోసి రవాణా చేస్తున్నాడని సమాచారం.
- సదరు అధికారి పనిచేస్తున్న పరిధిలో సుమారు 20 దుగోడ మిషన్లు ఉండగా ఒక్కో మిషన్ యజమాని నుంచి ఆరు నెలలకోసారి ఫిక్స్ డ్ ముడుపులు పుచ్చుకుంటున్నట్లు తెలిసింది. అంతేకాదు దందాలో బుసలు కొడుతున్న సామిల్ లీజుదారుడు షాడో అధికారిగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణా ఉంది.
- ఈ రేంజ్ పరిధిలో ప్రధాన రహదారిలో ఉన్న ఓ గ్రామం వద్ద ఇటుక బట్టీల నిర్వాహకులు కలపను వినియోగిస్తున్నారు. అనుమతులు పొందకుండా వాడుతున్నారని ఒక్కో ఇటుక బట్టి యజమాని నుంచి రూ.10 వేలు పెనాల్టీ ప్రభుత్వ ఖాతాకు జమ చేస్తే అంతకంటే ఎక్కువ మొత్తంలో సదరు అధికారి ముడుపులను గుంజుతున్నట్లు సమాచారం.
- అటవీ శాఖ నిధులతో తన పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లోనూ స్వప్రయోజనాల కోసం సదరు అధికారి నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నట్లు తెలిసింది.





బుధవారం
26.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



పోలింగ్ సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎన్నికల అధికారులు



పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన సిబ్బంది

# రేపే పోలింగ్

- రెండు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక
- నల్లగొండ ఉపాధ్యాయ బరిలో 19 మంది..
- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు, సామగ్రి

అక్షరదర్బార్, వరంగల్ : ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ (ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్) రెండు ఎమ్మెల్సీ స్థానాలకు, నల్లగొండ, వరంగల్, ఖమ్మం (ఉపాధ్యాయ) ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 27న పోలింగ్ జరుగనున్నది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా జిల్లాల పరిధిలో అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. కాగా, మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసింది. కరీంనగర్ రెండు ఎమ్మెల్సీ స్థానాల నుంచి మొత్తం 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి 19 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తంగా ఏడు ఉమ్మడి జిల్లాలో మూడు ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ఉత్కంఠ రేపుతున్నది. ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు.. ఎవరి బలమెంత అన్న చర్చోపచర్చలు టీచర్లు, గ్రాడ్యుయేట్లలో జోరుగా సాగుతున్నాయి. మార్చి 3న ఫలితాలు వెలువడనున్నాయి.

### పోటాపోటీ..

ఉమ్మడి నల్లగొండ టీచర్స్ నియోజకవర్గంలో అభ్యర్థుల మధ్య పోటాపోటీ నెలకొంది. ప్రస్తుత ఎమ్మెల్సీ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి, పీఆర్టీయూ టీఎస్ నుంచి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, తపస్-బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డి, టీపీఆర్టీయూ నుంచి హర్షవర్ధన్‌రెడ్డి, సీపీఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, స్వంత్రత్ర అభ్యర్థిగా సుందర్‌రాజ్‌యాదవ్ మరికొందరు అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్‌కు ఒక్కరోజు మాత్రమే సమయం ఉండటంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఎన్నికల సామగ్రి పంపిణీ..

నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్ నుండి జిల్లాలోని (16) కేంద్రాలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె వీరబ్రహ్మచారి, మహబూబాబాద్,తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు కే.కృష్ణవేణి, జి.గణేష్, ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తదితరులు ఉన్నారు.

### సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ ధీమా..

నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ హోరాహోరీగా తలపడింది. వరంగల్, నల్లగొండ, ఖమ్మం స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రధాన యూనియన్లకు ధీటుగా ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడిగా గుర్తింపు ఉన్న వెంకటస్వామి అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని టీచర్లు, విద్యావంతులతో విస్తృత పరిచయాలున్నాయి. బీసీ నేత నారగోనితోపాటు బీసీ అధ్యాపక సంఘాలు, పలు యూనియన్ల మద్దతు కూడగట్టి దూకుడుగా వెళ్లారు. వెంకటస్వామి గెలుపు కోసం సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ప్రచారం చేపట్టారు. నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో విజయంపై సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు ధీమాతో ఉన్నారు.

## 106 ఏండ్ల వృద్ధురాలు మృతి

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన జక్కుల మల్లమ్మ( 106) బుధవారం ఉదయం మృతి చెందింది. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, 28 మంది మనవళ్లు మనవరాలు, ముని మనవరాలు ఉన్నారు.

## నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి

- స్టేషన్ ఘన్‌పూర్‌లోని అమ్మమ్మ ఇంటి వద్ద ఘటన
- స్వగ్రామం నష్కల్‌లో విషాదం

అక్షరదర్బార్, జనగామ: జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి నాలుగేళ్ల చిన్నారి మృతి చెందింది. చిల్పూర్ మండలం నష్కల్కు చెందిన పాశం రాజు-అపూర్వ దంపతుల కూతురు స్టేషన్ ఘన్‌పూర్‌లోని అమ్మమ్మ ఇంటి వద్ద నీటి తొట్టిలో పడి చనిపోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చిన్నారి మృతితో నష్కల్ గ్రామంలో విషాదం అలుముకుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెండుసార్లు పది పరీక్షలు

- తొలుత ఫిబ్రవరిలో, మరోసారి మేలో..
- ముసాయిదా నివేదికకు సీబీఎస్ఈ ఆమోదం..

అక్షర దర్బార్, హైదరాబాద్: పదో తరగతి బోర్డు పరీక్షలు యేటా రెండు సార్లు నిర్వహించాలనే ముసాయిదా నిబంధనలకు సీబీఎస్ఈ మంగళవారం ఆమోదం తెలిపింది. తొలిగా ఫిబ్రవరి 17 నుంచి మార్చి 6 వరకు, రెండో ఎడిషన్‌గా మే 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించాలని ఈ ముసాయిదా పేర్కొంది. ఈ రెండు పరీక్షలు మొత్తం సిలబస్‌పై ఉంటాయని, విద్యార్థులకు ఒకే పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తారని వివరించింది. పరీక్ష ఫీజులోనూ మార్పులుంటాయని, రెండు పరీక్షలకు ఫీజు ఒకేసారి దరఖాస్తు చేస్తుండగానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ రెండు ఎడిషన్ల పరీక్షలే సప్లిమెంటరీ పరీక్షలుగానూ ఉంటాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ మరే స్పెషల్ ఎగ్జామ్స్ నిర్వహించరాదని ఈ డ్రాఫ్ట్ నిబంధనలు వివరించాయి. ఈ విధానం వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి అమల్లోకి రానుంది. ఈ ముసాయిదాపై పబ్లిక్ నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు సీబీఎస్ఈ సిద్ధమైంది.

## ర్యాగింగ్‌కు విద్యార్థిని బలి!

- అగ్రికల్చర్ స్టూడెంట్ ఆత్మహత్య
- కాలేజీ గదిలోనే ఫ్యాన్ కు ఉరేసుకున్న యువతి
- పైడిపల్లి వ్యవసాయ కళాశాలలో కలకలం



అక్షరదర్బార్, వరంగల్ : జిల్లా కేంద్రంలోని ములుగు రోడ్డు పైడిపల్లి వద్ద గల వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆవరణలోనే వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ ఫస్టియర్ విద్యార్థిని రేష్మిత (20) ఆత్మహత్య కలకలం రేపింది. కళాశాలలోని ఓ గదిలో ఫ్యాన్ ఉరేసుకొని సూసైడ్ చేసుకుంది. మృతురాలి స్వస్థలం నల్గొండ జిల్లా. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా ఇక్కడ నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో కొంత కాలంగా ర్యాగింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సీనియర్లు ర్యాగింగ్ చేస్తున్నారని గతంలో విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పగా వారు నచ్చజెప్పి తిరిగి కాలేజీకి పంపినట్లు సమాచారం. ఈక్రమంలోనే ఇవాళ బలవన్మరణానికి పాల్పడటం గమనార్హం. మరోపక్క ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలు కూడా కారణమని తెలుస్తున్నది. ఏనుమాముల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రూ. 39.74 కోట్లు




- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విడుదల
- 66, 640 మంది ఖాతాల్లో నగదు జమ
- ఉపాధి కూలీలకు రేవంత్ సర్కార్ తీపి కబురు
- ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లోనే..
- ఎలక్షన్ తర్వాత మిగిలిన ప్రాంతాల్లో..

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు తీపి కబురు అందించింది. ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు జమ చేస్తోంది. ప్రభుత్వం జనవరి 26వ తేదీన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించింది. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో నిధులు 18,180మందికి రూ.6వేలు చొప్పున జమ చేసింది. ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో భరోసా నిలిచిపోయింది. అయితే ఎన్నికల కోడ్ అమలులోలేని ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి జిల్లాలకు 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించారు. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లు చెల్లించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనున్న ప్రభుత్వం స్పష్టం చేసింది.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915